











SWAMI VARIKI DASOHAM


ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR





# YATHIRAJAVIMSATHI




## PADMAJA AMMA GARIKI DASOHAM








# YATHIRAJA VIMSATHI






## AVATHARIKA

అన్ని తపస్సులలోకి గొప్పదైన తపస్సేమిటి?
ప్రపత్తి అంటే ఏమిటి? ప్రపన్నులు ఎలా ఉండాలి?
చరమోపాయనిష్ఠ అంటే ఏమిటి?
*శ్రీద్వరవరమునులు అనుగ్రహించిన యతిరాజవింశతి అనే స్తోత్ర వ్యాఖ్యాన విశేషాలు* పంచుకునే ప్రయత్నం 🙏

యతిరాజవింతి తనియన్:

యః స్తుతిం యతిపతి ప్రసాదనీమ్
వ్యాజహార యతిరాజవింశతిమ్ ।
తమ్ ప్రపన్నజన చాతకాంబుదమ్
నౌమి సౌమ్యవరయోగిపుఙ్గవమ్ ॥

## TANIYAN

యతిరాజవింతి తనియన్:

యః స్తుతిం యతిపతి ప్రసాదనీమ్
వ్యాజహార యతిరాజవింశతిమ్ ।
తమ్ ప్రపన్నజన చాతకాంబుదమ్
నౌమి సౌమ్యవరయోగిపుఙ్గవమ్ ॥

తాత్పర్యము:
"ఏ శ్రీమద్వరవరమునులు భగవద్రామానుజులకు ఆనందాన్ని కలిగించే యతిరాజవింశతి అనే స్తుతిని ప్రతిపాదించారో... ప్రపన్నజనులనే చాతకపక్షులకు మేఘం వలె సంతోషాన్ని కలిగించే ఆ శ్రీమద్వరవరమునులకు నమస్కరిస్తున్నాను" అంటూ మామునుల అష్టదిగ్గజములలో ఒకరైన స్వామి ఎఱుమ్బిఅప్పా (దేవరాజగురువులు) అనుగ్రహించారు.

ASHTADIGGAJAALU



ERUMBIAPPA




CHATHAKA PAKSHI





PADMAJA AMMA GARIKI DASOHAM

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR






YATHIRAJAVIMSATHI

యతిరాజవింతి 1వ శ్లోకము:

శ్రీమాధవాంఘ్రిజలజద్వయ నిత్యసేవా
ప్రేమావిలాశయ పరాఙ్కుశ పాదభక్తమ్ ।
కామాదిదోషహర మాత్మపదాశ్రితానామ్
రామానుజమ్ యతిపతిమ్ ప్రణమామి మూర్ధ్నా ॥

తాత్పర్యము:
శ్రియఃపతి పాదపద్మముల ద్వంద్వమును నిత్యం సేవించడంలోని ప్రేమచేత వ్యాప్తమైన హృదయం కల స్వామి నమ్మాళ్వార్ల శ్రీచరణముల పట్ల భక్తికలవారు, తమ పాదములను ఆశ్రయించినవారి కామాది దోషములను పోగొట్టేవారు యతిరాజులైన యెమ్బెరుమానార్లను శిరసా నమస్కరిస్తున్నాను.


యతిరాజవింతి 2వ శ్లోకము:


శ్రీరంగరాజచరణామ్బుజ రాజహంసమ్
శ్రీమత్పరాఙ్కుశ పదామ్బుజభృఙ్గరాజమ్ ।
శ్రీభట్టనాథపరకాల ముఖాబ్జమిత్రమ్
శ్రీవత్సచిహ్నశరణమ్ యతిరాజమీడే ॥

తాత్పర్యము:
శ్రీరంగనాథుని శ్రీపాదపద్మములందు రాజహంసవంటివారు, భగవదనుభవమనే కైంకర్యలక్ష్మిని నిత్యముగా కల స్వామినమ్మాళ్వార్ల శ్రీచరణకుసుమము నందు వాలే గొప్పతుమ్మెద వంటివారు, స్వామి పెరియాళ్వార్లు, స్వామి తిరుమఙ్గైమన్నన్ తిరుముఖపద్మములను వికసింపచేసే రామానుజదివాకరులను, స్వామి కూరత్తాళ్వాన్లకు ప్రాప్యభూతులైన ఉడయవర్లను స్తుతించుచున్నాను.

SLOKAM 1,2

16-11-2021





SRIYAHPATI

SWAMI NAMMALWAR

BAGAVATH RAMANUJULU VARAU







PADMAJA AMMA GARIKI DASOHAM






SWAMI PERIYALWAR

Divyadesam.com
Koorathazhwan, Kooram Temple , Kanchipuram,...
Visit


Anudinam.org
Thirumangai Azhwar





ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR




YATHIRAJAVIMSATHI






Kainkaryam

యతిరాజవింతి 3వ శ్లోకము:

వాచా యతీన్ద్ర! మనసా వపుషా చ యుష్మత్
పాదారవిన్దయుగళమ్ భజతామ్ గురూణామ్ ।
కూరాధినాథ కురుకేశ ముఖాద్యపుంసామ్
పాదానుచిన్తనపర స్సతతమ్ భవేయమ్ ॥

తాత్పర్యము:
"ఓ యతీన్ద్రా! మనస్సుతో, వాక్కుతో, శరీరంతో మీ శ్రీపాదపద్మముల ద్వంద్వమును సేవించే ఆచార్యులైన స్వామి కూరత్తాళ్వాన్, స్వామి తిరుక్కురుగైపిరాన్ పిళ్ళాన్ మొదలైన పూర్వాచార్యుల శ్రీపాదములను నిత్యము ధ్యానించే ప్రావణ్యము కలవాడినిగా ఉండాలి."

యతిరాజవింతి 4వ శ్లోకము:

నిత్యమ్ యతీన్ద్ర! తవదివ్యవపుస్మృతౌ మే
సక్తమ్ మనో భవతు వాగ్గుణకీర్తనేఽసౌ ।
కృత్యమ్ చ దాస్య కరణే తు కర ద్వయస్య
వృత్త్యన్తరేఽస్తు విముఖమ్ కరణత్రయమ్ చ ॥

తాత్పర్యము:
"ఓ యతీన్ద్రా! నా మనస్సు మీ దివ్య మఙ్గళతిరుమేనినే నిత్యము స్మరించుటయందు, నా వాక్కు స్సతతము మీ కళ్యాణగుణ కీర్తన చేయుటయందు, నా హస్తద్వయమ్ మీ కైంకర్యాన్ని చేయుటయందు సక్తమవ్వాలి మరియు త్రికరణములతో విషయాన్తరముల పట్ల విముఖత కలగాలి."




kazhiyur varadan's blog
Swamy Ramanuja's Eighteen glorious visits to...
Visit




SrIvaishNava guruparamparai - ...
thirukkurugaippirAn piLLAn | SrIvaishNava...
Visit

SLOKAM 3 ,4

17-11-2021




Sri Vaishnavam - WordPress.com
Koorathalwar
Visit



# YATHIRAJAVIMSATHI







భగవద్రామానుజుల శ్రీచరణముల యందు విశ్వాసం, ప్రేమ, భక్తి ఉందా?
మామునులు ఏమంటున్నారు?
5వ శ్లోకంలో ఆ మూడు పదాలు ఏంటి?






యతిరాజవింతి 5వ శ్లోకము:
"అష్టాక్షరాఖ్యమనురాజపదత్రయార్థ
నిష్ఠామ్, మమాత్ర వితరాద్య యతీన్ద్రనాథ।
శిష్టాగ్రగణ్య జనసేవ్యభవత్పదాబ్జే
హృష్టాఽస్తు నిత్యమనుభూయ మమాస్య బుద్ధిః॥"

తాత్పర్యము:
"యతీన్ద్ర! ఓ స్వామీ! అష్టాక్షరీ అనే మంత్రరాజము యొక్క మూడు పదముల అర్ధమునందు నాకు ఈలోకమందే, ఇప్పుడే నిష్ఠ కలిగే విధంగా మరియు శిష్టులలో అగ్రగణ్యులు (వేదములనే ప్రధాన ప్రమాణముగా ఒప్పుకుని తదనుగుణంగా ఆచరించే ఆస్తికాగ్రేసరులలో ముఖ్యమైనవారు) అయిన స్వామి కూరత్తళ్వాన్ మొదలైనవారిచే ఆశ్రయింపదగిన దేవరవారి శ్రీచరణారవిందములను ప్రతిదినము అనుభవించి నాయొక్క బుద్ధి సంతోషం పొందే విధంగా అనుగ్రహించండి."







యతిరాజవింతి 6వ శ్లోకము
"అల్పాపి మే న భవదీయపదాబ్జభక్తిః
శబ్దాదిభోగరుచిరన్వహ మేధతే హా ।
మత్పాపమేవ హి నిదానమముష్యనాన్యత్
తద్వారయార్య యతిరాజ! దయైకసిన్ధో ॥"

తాత్పర్యము:
"ఓ యతిరాజా! ఏకొంచెము కూడా నాకు దేవరవారి శ్రీచరణారవిందములయందు భక్తి లేదు, ప్రతిదినము శబ్దాదివిషయముల యొక్క అనుభవమునందు ప్రీతి వృద్ధిచెందుతూనే ఉంది.. అయ్యో! నాయొక్క పాపమే దీనికి కారణము తప్ప వేరొకటి కాదు, ఓ పూజ్యుడా! ప్రధానంగా దయాగుణమునకు సముద్రమైనవాడా! (నాయొక్క) ఆ పాపమును పోగొట్టుము"










18-11-2021

SLOKAM 5,6






YATHIRAJAVIMSATHI

చెయ్యకూడని పనులు ఏమిటి? అపచారాలేమిటి?? స్వామి మణవాళమామునులు అంతటి వారే "వృత్యాః పశుః" అంటూ నైచ్యానుసంధానం చేస్తే... ఇక మన స్థితి ఏమిటి?






Vishnu as Nrisimha killing Hiranyakashipu

యతిరాజవింతి 7వ శ్లోకము:

"వృత్యా పశుర్నరవపుస్త్వహమీదృశోఽపి
శ్రుత్యాదిసిద్ధ నిఖిలాత్మగుణాశ్రయోఽయమ్ ।
ఇత్యాదరేణ కృతినోఽపి మిథఃప్రవక్తుమ్
అద్యాపి వఞ్చనపరోఽత్ర యతీన్ద్ర వర్తే ॥"

తాత్పర్యము:

"ఓ యతీన్ద్ర! (శాస్త్రవిహితకర్మలు అనుష్ఠించుటకు తగిన) మనుష్యశరీరము కలవాడను కానీ, నేను చేసే పనులచే పశుప్రాయుడను... ఇట్టి వాడను అయినప్పటికీ ఈ లోకంలో మహాత్ములందరూ "ఇతడు (ఈ మామునులు) వేదాది శాస్త్రాలలో చెప్పబడిన సకల ఆత్మగుణసంపన్నులు" అని పరస్పరం చెప్పకునే విధంగా ఇప్పుడు కూడా మోసగాడనై ఉన్నాను"



Samayam Telugu

Visit

ramanujacharya jayanti 2020: రామానుజాచార్య ...

యతిరాజవింతి 8వ శ్లోకము:

"దుఃఖావహోఽహమనిశమ్ తవ దుష్టచేష్టః
శబ్దాదిభోగనిరత శ్శరణాగతాఖ్యః ।
త్వత్పాదభక్త ఇవ శిష్టజనౌఘమధ్యే
మిథ్యాచరామి యతిరాజ! తతోఽస్మి మూర్ఖః ॥"

తాత్పర్యము:

"ఓ యతిరాజా! శరణాగతుడని పేరు కల నేను చేయకూడని చెడ్డపనులన్నీ చేసి, శబ్దాది విషయభోగాలలో మునిగి దేవరవారికి నిత్యమూ దుఃఖమే కలుగచేస్తున్నాను... అయినా శిష్టజనసమూహం (భాగవతగోష్ఠి) మధ్య దేవరవారి శ్రీచరణములయందు భక్తి కలవానివలె కృత్రిమంగా తిరుగుతున్నాను, అందువలన నేను మూర్ఖుడను" అంటూ తమ నైచ్యాన్ని అనుసంధానం చేస్తున్నారు "పొయ్యిల్లాద" మణవాళమామునులు.



Hindu Scriptures

Visit

Manavala Mamunigal |






SrIvaishNava granthams - Word...

Visit

SrIvachana bhUshaNam |



indianetzone.com


Visit

Pillai Lokacharya, Indian

SLOKAM 7,8






భాగవతుల లక్షణమేమిటి??
ఆచార్యులు, వారనుగ్రహించిన మంత్రం, ఆ మంత్రప్రతిపాద్యుడైన పరమాత్మ పట్ల ఎలా ఉండాలి?


YATHIRAJAVIMSATHI



HariOme
Visit
గురువు అనగా? | Who Is Guru

యతిరాజవింతి 9వ శ్లోకము:
"నిత్యమ్ త్వహమ్ పరిభవామి గురుమ్ చ మన్త్రమ్
తద్దేవతామపి న కించిదహో బిభేమి ।
ఇత్థమ్ శఠోఽప్యశఠవ ద్భవదీయసఙ్ఘే
హృష్టశ్చరామి యతిరాజ తతోఽస్మి మూర్ఖః॥"

తాత్పర్యము:
"ఓ యతిరాజా! నేను ప్రతిదినము ఆచార్యుని, వారనుగ్రహించిన మంత్రమును, ఆ మంత్రమునందు ప్రతిపాదింపబడిన పరమాత్మను అవమానము చేయుచున్నప్పటికీ, కొంచెము కూడా భయపడకుండా ఉన్నాను. అయ్యో! ఈప్రకారముగా ధూర్తుడనై ఉన్నప్పటికీ... దేవరవారి సంబంధుల గోష్ఠిలో దుష్టుడను కాని విధంగా సంతోషంగా సంచరిస్తూ మూర్ఖుడను అవుతున్నాను"




యతిరాజవింతి 10వ శ్లోకము:
"హా! హన్త! హన్త మనసా క్రియయా చ వాచా
యోఽహమ్ చరామి సతతమ్ త్రివిధాపచారాన్।
సోఽహమ్ తవాప్రియకరః ప్రియకృద్వదేవ కాలమ్
నయామి యతిరాజ! తతోఽస్మి మూర్ఖః॥"

తాత్పర్యము:
"ఓ యతిరాజా! అయ్యో! అయ్యో! ఏ నేను మనసా-వాచా-కర్మణా ఎల్లప్పుడూ మూడు విధములైన అపచారములను చేయుచున్నానో... అటువంటి నేను దేవరవారికి అప్రీతిని చేయువాడనై ఉన్నప్పటికీ, ప్రియమును చేయువానివలె ఈ ప్రకారముగా కాలము గడుపుచున్నాను" అంటూ మిక్కిలి దుఃఖపడుతున్నారు "పొయ్యిల్లాద" మణవాళమామునులు.








SLOKAM 9,10

22-11-2021










YATHIRAJAVIMSATHI

పాపాలు చేసినా భయం,పశ్చాత్తాపం,సిగ్గు
కలుగకపోతే... ఏమౌతుంది?
నిరంతర శ్రవణం వలన కలిగే ప్రయోజనమేమిటి??
అసలు గుడ్డివాడు ఎవరు!???

యతిరాజవింశతి 11వ శ్లోకము:
"పాపే కృతే యది భవన్తి భయానుతాప-
లజ్జాః, పునః కరణ మస్య కథమ్ ఘటేత ।
మోహేన మే న భవతీహ భయాదిలేశః
తస్మాత్పునః పునరఘమ్ యతిరాజ! కుర్వే ॥"

తాత్పర్యము:
"ఓ జితేన్ద్రియాగ్రగణ్యా! పాపము చేసిన యెడల...
భయము, పశ్చాత్తాపము, సిగ్గు కలుగుతే ఇక మరల
ఆ పాపము చేయుట ఎలా సంభవిస్తుంది? కానీ నాకు
అజ్ఞానము చేత ఇందు (నేను చేసిన పాపమందు)
భయం మొదలైనవి లేశమాత్రమైనా కలుగుట లేదు.
కనుక నేను మరల మరల పాపమును చేస్తున్నాను"





యతిరాజవింశతి 12వ శ్లోకము:
"అన్తర్బహిస్సకలవస్తుషు సన్తమీశమ్
అంధః పురః స్థితమివాహ మవీక్షమాణః ।
కన్దర్పవశ్యహృదయ స్సతతమ్ భవామి
హన్త! త్వదగ్రగమనస్య యతీన్ద్ర! నార్హః ॥"

తాత్పర్యము:
"ఓ జితేన్ద్రియ శిఖామణి! గుడ్డివాడి ముందున్న
వానిని (చూడలేడు) వలె... సమస్త పదార్థములలో
లోపల-బయట వ్యాపించి ఉన్న సర్వేశ్వరుని
చూడనివాడనయ్యాను. నేను ఎల్లప్పుడూ మన్మధునికి
స్వాధీనమైన మనసు కలవాడనయ్యాను... అయ్యో!
దేవరవారి ముందుకు వచ్చుటకు కూడా అర్హత
లేనివాడను" అంటూ మిక్కిలి దుఃఖపడుతున్నారు
"పొయ్యిల్లాద" మణవాళమామునులు.














SLOKAM 11,12

23-11-2021

MANMADHUDU












YATHIRAJAVIMSATHI

వాక్కుచేతగానీ, మనసు చేతగానీ తెలుపలేనటువంటి వైభవం ఎవరిది?తాపత్రయములు అంటే ఏమిటి?? మనం దేని మీద శ్రద్ధ పెట్టాలి???




యతిరాజవింతి 13వ శ్లోకము:
"తాపత్రయీ జనితదుఃఖనిపాతినోఽపి
దేహస్థితౌ మమ రుచిస్తు న తన్నివృత్తౌ।
ఏతస్య కారణమహో! మమ పాపమేవ
నాథ! త్వమేవ హర తద్యతిరాజ! శీఘ్రమ్ ॥"

తాత్పర్యము:
"ఓ యతిరాజా! ఆధ్యాత్మిక - ఆదిదైవిక - ఆదిభౌతికములనే త్రివిధతాపములచే కలిగిన దుఃఖమందు మగ్నమైనప్పటికీ, వీటికి కారణమైన ఈ శరీరమునందు ఆశ చావక.. శరీరపోషణయందే ఆసక్తి కలవాడుగా ఉన్నాను. అయ్యో! దీనికి కారణం నా పాపమే... ఓ స్వామీ! ఆ పాపమును దేవరవారే త్వరగా నశింపచేయాలి" అంటూ "పొయ్యిల్లాద" మణవాళమామునులు విన్నపం చేస్తున్నారు.




యతిరాజవింతి 14వ శ్లోకము:
"వాచామగోచర మహాగుణ దేశికాగ్ర్య
కూరాధినాథకథితాఖిల నైచ్యపాత్రమ్।
ఏషోఽహమేవ న పునర్జగతీదృశస్తత్
రామానుజార్య కరుణైవతు మద్గతిస్తే ॥"




Anudinam.org
Panchastavam Of Koorathazhwar - Recitatio...
Visit



Anudinam.org
Kanchi Sri Varadaraja Perumal Temple Vaikasi...
Visit

తాత్పర్యము:
"ఓ రామానుజార్యా! వాఙ్మనసులకు తెలియబడని మహాగుణములు కల పూర్వాచార్యులలో అగ్రగణ్యులైన స్వామి కూరత్తాళ్వాన్ అనుగ్రహించిన (పంచస్తవములలో) సకల నైచ్యములకు నేనే పాత్రుడనైయ్యాను.ఈలోకమందు నావంటి దుర్గుణుడు మరొకడుండడు. అందుచేత నాకు దేవరవారి కృప తప్ప మరొక గతి లేదు" అంటూ తమ తప్పులను మన్నించమని ప్రార్థిస్తున్నారు "పొయ్యిల్లాద" మణవాళమామునులు.



Sacrifice

It is satisfying to live for others than to be self-centred. In today's mechanised world man has become another machine. 'Me' and 'Mine' dominate our thinking. This has resulted in bickering and misery. Tyaga is like a yaga. It confers untold benefits in terms of peace to oneself and to others. Koorattalvan gave his eyes to save his Acharya. His example should inspire us to make small sacrifices, atleast.

The tyranny of the King

The fanatical saivite king Kulottunga Chola, who ruled from Rajendracholapuram, was tyrannising people to acknowledge Siva as the greatest. He made them sign a declaration that there is none greater than Shiva (Shivath Parataram Nasti). Those who refused to sign were tortured. A Vaishnava, Naaluran, who had great influence with the king taunted the king saying that if Sri Ramanuja does not sign it, the declaration of faith is not worth the paper it is written on. The King sent for Sri Ramanuja. He was away to the Kaveri to have his bath at Thavaraasan Padittural. Koorattalvan who caught scent of the intention of the messengers from the King, fearing harm to Sri Ramanuja, donned the ochre robes and tridandam of Sri Ramanuja and went to the King's Court, alongwith Periya Nambigal. Sri Ramanuja returned from the ghat and being advised by Mudaliandan and others donned the white clothes of Koorattalvan and with a few disciples walked away towards Melkote in Mysore State.

Principle is dearer than eye

When Koorattalvan and Periya Nambigal reached the Courts, they were asked to sign the declaration. Koorattalvan maintained through argument and quotations that the greatest is Sriman Narayana. The King commanded him to sign. Koorattalvan wrote in mockery of the declaration. Beyond Shiva there exists dronam. Shiva and dronam are two measures (like our litre, etc.) dronam being the bigger. The King who could not tolerate this insult and insolence ordered Alvan's eyes to be gouged out. Alvan said that it is a sin to have the eyes that had seen one like the King and gouged out his eyes with his nails. Nambigal did not escape the King's wrath. The two blinded men left the town. Periya Nambigal died on the way to Srirangam. Alvan performed his last rites there and proceeded to Srirangam. He gave up his eyes (darsanam) to save the principle (darsanam) and attained to immortal glory by saving his Acharya.



Vedicfeed
Atma and Paramatma
Visit

SLOKAM 13,14








**YATHIRAJAVIMSATHI**

**SLOKAM 15,16**

మనకి ఏంకావాలి అని కోరుకోవాలి? ఏం తొలగించాలని ప్రార్థించాలి?
"ఇష్టప్రాప్తి-అనిష్ట నివృత్తి" గా మన ఆళ్వారాచార్యులు ఏం కోరుకున్నారు?

యతిరాజవింతి 15వ శ్లోకము:
"శుద్ధాత్మ యామునగురూత్తమ కూరనాథ!
భట్టాఖ్యదేశికవరోక్త సమస్తనైచ్యమ్ ।
అద్యాస్త్యసంకుచితమేవ మయీహ లోకే
తస్మాద్యతీన్ద్ర! కరుణైవ తు మద్గతిస్తే ॥"

తాత్పర్యము:
"ఓ యతీన్ద్ర! మహాత్ములైన శ్రీయామునాచార్యులు, ఆచార్యోత్తములైన శ్రీకూరేశులు, శ్రీపరాశర భట్టర్లు అనే గొప్ప ఆచార్యులచే చెప్పబడిన సకల నైచ్యములు ఇప్పుడు ఈలోకంలో నాలో ఏ లోటూ లేకుండా పూర్ణమై ఉన్నాయి. కాబట్టి దేవరవారి యొక్క కరుణయే నాకు రక్షకము" అంటూ అనన్యార్హముగా "పొయ్యిల్లాద" మణవాళమామునులు విన్నపం చేస్తున్నారు.



Simplicity
Koorathazhwan - The torch bearer of the Sri Vaishnava...
Visit




SrIvaishNava guruparamparai - ...
piLLai lOkam jIyar | SrIvaishNava...
Visit



SrIvaishNava guruparamparai - ...
parAsara bhattar | SrIvaishNava...
Visit



Wikipedia
Yamunacharya - Wikipedia
Visit

యతిరాజవింతి 16వ శ్లోకము:
"శబ్దాదిభోగవిషయా రుచి రస్మదీయా
నష్టా భవత్విహ భవద్దయయా యతీన్ద్ర! ।
త్వద్దాస దాసగణనా చరమావధౌ యః
తద్దాసతైకరసతాఽవిరతా మమాస్తు ॥"

తాత్పర్యము:
"ఓ జితేన్ద్రియ శిరోమణి! ఈ లోకమందున్నప్పుడే నాకు శబ్దాదిభోగములు యందు ఆసక్తిని నశింపచేసి, దేవరవారి దాసుల యొక్క దాసుల పరిగణనలో చిట్టచివరి దాసులకు అవిచ్ఛిన్నంగా కైంకర్యము చేయుట యందు ప్రీతి కలగే విధంగా దేవరవారు దయతో అనుగ్రహించాలి" అంటూ ప్రార్థిస్తున్నారు "పొయ్యిల్లాద" మణవాళమామునులు.





**Description** **30- 11- 2021**

**Inauguration Of Website🙏 వెబ్సైట్ ఆవిష్కరణ**








శ్రీరంగనాథుడు ఎవరి వశమై ఉన్నాడు?
పరత్వ-సౌలభ్యాలకు నిలయమైన సాక్షాత్తు ఆ రంగరాజే వీరి అధీనంలో ఉన్నారట.... ఎవరి గురించి చెప్తున్నారో తెలుసుకుందామా!???


**YATHIRAJAVIMSATHI**


యతిరాజవింతి 17వ శ్లోకము:
"శ్రుత్యగ్రవేద్య నిజదివ్యగుణ స్వరూపః
ప్రత్యక్షతా ముపగతస్త్విహ రఙ్గరాజః ।
వశ్య స్సదా భవతి తే యతిరాజ! తస్మాత్
శక్తః స్వకీయజనపాపవిమోచనే త్వమ్ ॥"

తాత్పర్యము:
"ఓ యతిభూపతి! ఉపనిషత్తులలో ప్రతిపాదింపబడుతున్న తన దివ్యగుణాలను, స్వరూపాలను కలవాడై, అందరి నేత్రాలకు కనిపించే విధంగా (సౌలభ్యంతో) ఈ లీలావిభూతిలో (శ్రీరంగంలో) ఉండే శ్రీరఙ్గనాథుడే దేవరవారికి సదా వశపడి ఉన్నాడు. కనుక, మీ ఆశ్రితుల పాపములను పోగొట్టుటయందు దేవరవారు సమర్థులు" అంటూ "పొయ్యిల్లాద" మణవాళమామునులు విన్నపం చేస్తున్నారు.

**SRIRAMGAM**










యతిరాజవింతి 18వ శ్లోకము:
"కాలత్రయేఽపి కరణత్రయ నిర్మితాతి -
పాపక్రియస్య శరణమ్ భగవత్ క్షమైవ ।
సా చ త్వయైవ కమలారమణేఽర్థితా యత్
క్షేమ స్స ఏవ హి యతీన్ద్ర! భవచ్ఛ్రితానామ్ ॥"

తాత్పర్యము:
"ఓ యతీన్ద్రా! భూతభవిష్యద్వర్తమాన కాలములలో మనోవాక్కాయములచే అతి క్రూరమైన పాపములు చేసిన నాకు సర్వేశ్వరుని క్షమ తప్ప వేరు గతిలేదు. ఆ క్షమను సైతం దేవరవారే శ్రియఃపతి శ్రీపాదకమలముల వద్ద ప్రార్థించిరి (శరణాగతి గద్యముగా). ఆ ప్రార్థనే దేవరవారి ఆశ్రితులకు క్షేమోపాయము" అంటున్నారు మణవాళమామునులు.















**1-12-2021**

**SLOKAM 17, 18**








# అసలైన పురుషార్థం(ఫలం) ఏమిటి? దానిని ఎలా ప్రార్థించాలి??





**YATHIRAJAVIMSATHI**

**SLOKAM 19,20**

యతిరాజవింతి 19వ శ్లోకము:
"శ్రీమన్ యతీన్ద్ర! తవ దివ్యపదాబ్జ సేవామ్
శ్రీశైలనాథ కరుణా పరిణామదత్తామ్ ।
తా మన్వహమ్ మమ వివర్ధయ నాథ! తస్యాః
కామం విరుద్ధమఖిలం చ నివర్తయ త్వమ్ ॥"

తాత్పర్యము:
"భగవత్ కైంకర్యశ్రీ కలిగిన ఓ యతీన్ద్రా! మా ఆచార్యులైన స్వామి తిరువాయ్ మొழிపిళ్ళై గారి కృపావిశేషముచే అనుగ్రహింపబడిన దేవరవారి శ్రీచరణపద్మముల కైంకర్యమును ప్రతిదినము వృద్ధి పొందించుము. ఓ స్వామీ! ఆ కైంకర్య విరోధాలన్నింటినీ పోగొట్టుము" అంటూ "పొయ్యిల్లాద" మణవాళమామునులు విన్నపం చేస్తున్నారు.








యతిరాజవింతి 20వ శ్లోకము:
"విజ్ఞాపనం యదిద మద్య తు మామకీనమ్
అఙ్గీకురుష్వ యతిరాజ! దయామ్బురాశే! ।
అజ్ఞోఽయ మాత్మగుణలేశ వివర్జితశ్చ
తస్మా దనన్య శరణో భవతీతి మత్వా ॥"

తాత్పర్యము:
"ఓ దయాసముద్రుడా! యతిరాజా! 'ఈ మణవాళమాముని జ్ఞానం లేనివాడు, ఆత్మగుణాలు లేశమాత్రమైనా లేనివాడు' అని తలచి ఇప్పుడు నాయొక్క ఈ విన్నపాన్ని స్వీకరించండి"అంటూ ప్రార్థిస్తున్నారు మణవాళమామునులు.












**2-12-2021**







ఒక్కొక్క శ్లోకం వేయిగా తోచే 20శ్లోకాలు ఏవి?
యతిరాజవింశతిః సేవిస్తే ఏం లభిస్తుంది??

**MUGIMPU SLOKAM**




యతిరాజవింశతిః
"ఇతి యతికులధుర్యమేధమానైః
శ్రుతి మధురై రుదితైః ప్రహర్షయంతమ్ ।
వరవరముని మేవ చిన్తయన్తీ
మతిరియ మేతి నిరత్యయమ్ ప్రసాదమ్ ॥"

తాత్పర్యము:
"ఈవిధంగా చెవులకు ఇంపైనవిగా,
యతిసార్వభౌములైన ఉడయవర్ల చిత్తములో ఒకటికి పదింతలుగా ఆనందం అభివృద్ధి చెందే రీతిలో ఉన్న యతిరాజవింశతిః అనే స్తోత్రాన్ని అనుగ్రహించిన.. శ్రీమద్వరవరమునులనే ధ్యానం చేస్తున్న (ఇతర విషయానుసంధానం చేత వ్యాకులమైన) నా బుద్ధి.. అంతంలేని నిత్యమైన ప్రసన్నతను పొందుతున్నది" అంటూ యతీన్ద్రప్రవణులైన స్వామి మణవాళ మామునుల అష్టదిగ్గజములలో ఒకరైన స్వామి ఎఱుమ్బిఅప్పాగారు అనుగ్రహించారు.










**CHINTHAYANTHI**



**3-12-2021**





# SWAMI VARIKI DASOHAM



ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA
DASI GUNTUR